بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 22.06.2018 (Telugu)**

# అమ్మార్‌తో శత్రత్వము పెట్టుకొన్న వ్యక్తితో అల్లాహ్ శత్రత్వము పెట్టుకొనును, అమ్మార్‌తో కోపము పెట్టుకొన్న వ్యక్తితో అల్లాహ్ కోపము పెట్టుకొనును, ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప అనుచరుడైన హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ రజియల్లాహు అన్‌హు విశ్వసనీయత, త్యాగపు విశ్వాసభరిత హృదయపూర్వక ప్రస్తావన

*హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 22.06.2018 తేదీన - మస్జిద్ మస్జిద్ బైతుల్ ఫుతూహ్-లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఒక ఆరంభ, విశ్వాసపాత్రుడైన అనుచరుడు హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ వుండిరి. వారి తండ్రి హజ్రత్ యాసిర్ ఖహ్‌తాని సంతతికి చెందినవారు. వారి మాతృ దేశము యమన్ కాగా తమ ఇద్దరు సోదరులు హారిస్, మాలిక్‌తో కలిసి తమ సోదరున్ని అన్వేషించుచు మక్కా చేరుకొనిరి. హారిస్, మాలిక్ తిరిగి యమన్ వెళ్లిపోయిరి. కాని హజ్రత్ యాసిర్ మక్కాలోనే వుండిపోయిరి. అబూహుజైఫ మఖ్జూమితో ఒప్పందము కుదుర్చుకొనిరి. అబూ హుజైఫా తన బానిసరాలు హజ్రత్ సుమయ్యతో వారి వివాహము జరిపించిరి. ఆ దంపతులకు హజ్రత్ అమ్మార్ జన్మించిరి. అబూహుజైఫా మృతి చెందే వరకు హజ్రత్ అమ్మార్, యాసిర్ వారితోనే వుండేవారు. ఇస్లాం వచ్చినప్పుడు హజ్రత్ యాసిర్, హజ్రత్ సుమయ్యా, హజ్రత్ అమ్మార్, వారి సోదరుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ యాసిర్ విశ్వాసము ప్రకటించిరి. హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ ఇట్లనిరి. దారె అర్ఖమ్ ద్వారము వద్ద నేను హజ్రత్ సుహైబ్ బిన్ సనాన్‌తో కలిసితిని. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దరె అర్ఖమ్‌లో వుండిరి. నీవు ఏ ఉద్దేశముతో ఇక్కడికి వచ్చారని నేను సుహైబ్‌ను అడిగితిని. నీవు  ఎందుకు వచ్చావని సుహైబ్ నాతో అడిగెను. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్లి వారి శాసనము వినాలని కోరుకుంటున్నాను. నేను కూడ ఇందుకే వచ్చానని సుహైబ్ అనిరి. కనుక మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్ళితిమి. వారు మాకు ఇస్లాం గురించి తెలుపగా మేము ఇస్లాం స్వీకరించితిమి. సాయంత్రం వరకు మేము అక్కడ వుండి అనంతరం రహస్యముగా దారె అర్ఖమ్ నుండి బయటికి వచ్చితిమి.

తమ మతమును వీడాలని మక్కాలో హింసకు గురయ్యే బలహీనులలో హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ కూడ వుండిరి. వారు తమ మతమును వీడాలని మిట్టమధ్యాహ్నము ఘోర తాపములో వారిని భింసించేవారు.

ఉమర్ బిన్ అల్‌హకమ్ ఇట్లనిరి. హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్, హజ్రత్ సుహైబ్, హజ్రత్ అబూ ఫఖీహ్‌ను ఎంతగా హింసించేవారనగా వారు అసత్యమని భావించే మాటలు కూడ వారి నోట వెలువడేవి. ఎందుకనగా శత్రువు హింసించి వారి నోట ఆ మటలు అనిపించేవారు. ముహమ్మద్ బిన్ కాబ్ ఖర్జీ ఇట్లనిరి. నేను హజ్రత్ అమ్మార్ వీపున కాలిన గాయాలను చూచితినని నాకొక వ్యక్తి తెలిపెను. ఇదేమిటని నేను అడగగా హజ్రత్ అమ్మార్ ఇట్లనిరి. మధ్యాహ్నపు కఠిన ఎండలో మక్కా ఖురైషీలు నన్ను హింసించినప్పటి గాయాలివి. అమర్ బిన్ మైమూన్ ఇట్లనిరి. అన్యారాధకులు హజ్రత్ అమ్మార్‌ను అగ్నితో దహనం చేసిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి వద్ద నుండి వెళ్లినప్పుడు వారి తలపై తమ హస్తము వాల్చి ఇట్లనేవారు. یٰنَارُ کُوۡنِیۡ بَرۡدًا وَّسَلٰمًا عَلٰی عَمَّارٍ کَمَا کُنۡتِ عَلٰی اِبۡرٰہِیۡمَ۔ అనగా ఓ అగ్ని ఇబ్రాహీమ్ వలె అమ్మార్ కొరకు కూడ చల్లబడు, శాంతి కలిగించు.

హదీసులో ఇట్లు గలదు. హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ ఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి నేను మక్కా లోయలో వెళ్లుచుంటిని. మేము అబూ అమ్మార్, అమ్మార్, వారి తల్లి వద్దకు చేరుకుంటిమి. వారప్పుడు హింసకు గురగుచుండిరి. సదా ఇలాగే కొనసాగునా అని హజ్రత్ యాసిర్ అనిరి. హజ్రత్ యాసిర్‌తో వారిట్లనిరి. సహనము పాటించుము. అనంతరం ఇట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! యాసిర్ కుటుంబమును క్షమించుము. నిశ్చయముగా నీవు అలా చేసితివి. అనగా వారు క్షమించబడిరని అల్లాహ్ తఆలా ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి

వసల్లంనకు తెలిపెను.

మరో హదీసుల ఇట్లు గలదు. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారి వద్ద నుండి వెళ్ళుచుండగా వారు హింసించబడుచుండిరి. వారిట్లనిరి. ఓ యాసిర్ కుటంబము అల్లాహ్ తఆలా మీకు స్వర్గము లభించునని వాగ్దానము చేసినందున మీరు సంతోషించగలరు.

అన్యారాధకులు హ౻జత్ అమ్మార్‌ను నీలిలో ముంచి ఇబ్బందికి గురి చేసేవారు. ఇతర బాధలతో పాటు వారి తలపై నీళ్లు పోసి వారిని కొట్టేవారు. మరో హదీసు ప్రకారము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ౻జత్ అమ్మార్‌ను కలవగా హ౻జత్ అమ్మార్ రోధించుచుండిరి. హ౻జత్ అమ్మార్ కనుల నుండి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కన్నీరు తూడ్చు చుండిరి. నిన్ను అవిశ్వాసులు పట్టుకొని నీళ్లలో ముంచుచుండిరి. నీవు ఫలానా ఫలానా మాటలంటివి. మరల నీతో వారన్నచో నీవు ఆవే మాటలు అనుము. దీని వివరణ సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో గలదు. హ౻జత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లనిరి. అమ్మార్, వారి తండ్రి యాసిర్, బనీ మఖ్జూమ్ బానిసరాలిగి వున్న వారి తల్లి సుమయ్యను ఎంతగా హింసించేవారనగా వారి పరిస్థితులను చదివి శరీరము వణుకును. ఇస్లాం విశ్వాసపాత్రులైన వీరు ఒక సారి శారీరక హింసకు గురగుచుండగా అనుకోకుండా ఆంహ౻జత్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడి నుండి వెళ్లిరి. వారు వారిని దుఃఖముతో చూచుచు గద్గద స్వరముతో ఇట్లని ఓదార్చిరి. صبرآل یاسر فان موعد کم الجنۃ۔ అనగా ఓ యాసిర్ కుటుంబీకులారా! సహనమును వీడకుము. మీ ఈ బాధల వల్లనే అల్లాహ్ తఆలా మీకు స్వర్గము లభిఆంచునని వాగ్దానము చేసెను. తుదకు ఈ బాధలను తట్టుకోలేక యాసిర్ ప్రాణాలు కోల్పోయిరి. వృద్ధురాలైన సుమయ్య తొడపై అబూజహల్ అతి కిరాతకంగా బర్ఛితో కొట్టగా అది వారి శరీరమును చీల్చుచు వారి మర్మాంగములో తేలెను. అ అమాయకురాలు విలపించుచు ప్రాణాలొదిలెను. ఇప్పుడు అమ్మార్ మాత్రమే మిగిలిపోయిరి. వారిని కూడ వారు అతి కిరాతకంగా హింస, బాధకు గురి చేసిరి.

ఒక హిందువు అయిన ప్రకాశ్ దేవ్‌జీ హ౻జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర నామముతో వ్రాసిన పుస్తకము నుండి కొన్ని పంక్తులను హ౻జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ పుస్తకము చశ్మ మారిఫత్‌లో ఇట్లు వ్రాసిరి. హ౻జత్ అనగా ఆంహ౻జత్ సల్లల్లాహు అలైహి వసల్లంను తీవ్రంగా హింసించేవారు. వారు తోచిన విధముగా సహించేవారు. కాని తమ అనుచరుల మాధలను చూచి వారు భరించలేక పోయేవారు. ఆ నిరుపేద విశ్వాసులు అతి తీవ్ర హింసకనెరు గురయ్యేవారు. ప్రజలు ఈ బీదలు వెంటబెట్టుకొని అడవికి తీసుకెళ్లేవారు. బట్టలు విప్పి మండుచున్న ఉసికెపై పరుంబట్టేవారు. వారి యదపై రాళ్ల బెచ్చులు పెట్టేవారు. వారు ఈ దేడిని తట్టుకోలేక, భారమును మోయలేక నాలుక వెళ్లబెట్టేవారు. చాలా ఈ బాధలో ప్రాణాలు కోల్పోయిరి. ఆయా పీడితులలో ఒక వ్యక్తి అమ్మార్ కూడ వుండిరి. వారి కాళ్లు కట్టి వేసి ఆ రాళ్ల భూమిపై పరుండబెట్టేవారు. వారి యదపై రాయి పెట్టేవారు. ముహమ్మద్‌ను దూషించాలని ఆదేశించేవారు. వృద్ధుడైన వారి తండ్రిని కూడ ఇదే విధముగా హింసించిరి. వారి పీడిత భార్య సుమయ్య ఈ బాధను చూడలేక పోయెను. వినయంగా ఆమె వేడుకొనెను. ఆమె చూస్తుండగానే ఆమె భర్త, కుమారుడు హింసకు గురగుచుండిరి. అప్పుడు ఆమెను వివస్త్రురాలి చేసిరి. ఆమెను ఎంత హీనంగా హిసించిరనగా దానిని ప్రస్తావించుటకు కూడ సిగ్గు వచ్చును. ఈ తీవ్ర హింసలోనే ఆమె విలపించుచు ఈ విశ్వాసురాలు ప్రాణాలు కోల్పోయెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఆంహ౻జత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర గురించి, వారి అనుచరుల గురించి ఆ హిందువు పుస్తకము నుండి హ౻జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వ్రాసిన సారాంశమిది.

తన గృహములో ప్రార్థన కొరకు మస్జిద్ నిర్మించుకున్న మొదటి వ్యక్తి హ౻జత్ అమ్మార్. హ౻జత్ అమ్మార్ బిన్ యాసిర్ వలసదారునిగా మదీనా వచ్చినప్పుడు హ౻జత్ ముబష్షిర్ బిన్ అబ్దుల్ మన్జిర్ వద్ద విడిది చేసిరి. హ౻జత్ హుజైఫా బనిల్‌యమ్మాన్ రజియల్లాహు అన్‌హు మరియు హ౻జత్ అమ్మార్ రజియల్లాహు అన్‌హు మధ్య సోదరభావమును ఆంహ౻జత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏర్పాటు చేసిరి. హ౻జత్ అమ్మార్ నివాసము కొరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొంత భూమిని బహుకరించిరి. హ౻జత్ అబూసయీద్ ఖుద్రి రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. మస్జిద్ నబ్వీ నిర్మాణము సమయమున మేము ఒక్కొక్క ఇటికె ఎత్తుకెళ్లేవారము. కాని అమ్మార్ బిన్ యాసిర్ రెండు రెండు ఇటుకలు ఎత్తుకెళ్లేవారు. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారి వద్ద నుండి వెళ్లగా హ౻జత్ అమ్మార్ తలపై నున్న దుమ్మును తూడ్చి, ఇట్లనిరి. విచారము! తిరుగుబాటు దారులు వారిని హతమార్చుదురు.

అమ్మారి వారిని అల్లాహ్ వైపు ఆహ్వానించుచుండును. వారు అతన్ని అగ్ని వైపు పిలుపుచుచుండురు. కుట్రల నుండి నేను అల్లాహ్ తఆలా ఆశ్రయము కోరుచున్నాని హజ్రత్ అమ్మార్ దుఆ చేసేవారు.

అబ్దుల్లాహ్ బిన్ హుజైల్ కథనమిట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మస్జిద్ నిర్మించినప్పుడు అందరు ఇటుకలు, రాళ్లు మోయుచుండిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ అమ్మార్ కూడ అన్వేషించుచుండిరి. హజ్రత్ అమ్మార్ نحن المسلمون نبتنى المساجد అనగా మేము ముస్లిములము, మేము మస్జిదులు నిర్మిస్తామని పద్యము చదువుచుండిరి. అనారోగ్యము నుండి ఇప్పుడే కోలుకొని చాలా పని చేయుచున్నందున నేడు హజ్రత్ అమ్మార్ మరణించునని కొందరిని. ఈ విషయము విని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అమ్మార్ చేతి నుండి ఇటుకలు పడవేసి నీవు విశ్రాంతి తీసుకొమ్మని అనిరి. అతి బలహీన స్థితిలో కూడ వీరు సేవను వదులుకొనుటకు ఇష్టపడే వారు కాదు.

హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ బదర్, ఉహద్, ఖందఖ్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. వారు బైఅతె రిజ్వాన్‌లో కూడ పాల్గొనిరి.

హజ్రత్ హకమ్ బిన్ ఉతైబ ఇట్లు తెలిపిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా వచ్చినప్పుడు ఉదయం పొద్దెక్కిన తరువాత చేరుకొనిరి. నీడలో కూర్చొని విశ్రాంతి తీసుకొను, నమాజ్ చదువుకొను విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు ఒక స్థలము ఏర్పాటు చేయాలని హజ్రత్ అమ్మార్ అనిరి. కనుక అమ్మార్ కొన్ని రాళ్లు ప్రోగు చేసి. మస్జిద్ ఖుబాకు పునాదులు వేసిరి. నిర్మించబడిన మొట్ట మొదటి మస్జిద్ ఇదే. హజ్రత్ అమ్మార్ దీనిని నిర్మించిరి. హజ్రత్ ఇబ్నె ఉమర్ ఇట్లనిరి. నేను యామమ యుద్ధములో హజ్రత్ అమ్మార్‌ను చూచితిని. ఒక పర్వత శిఖరమున నిలబడి ముస్లిములను ఇట్లు పిలుచుండిరి. వారు చాలా వీరులు. ఓ ముస్లిములారా! మీరు స్వర్గము నుండి పారిపోవుచున్నారా! నేను అమ్మార్ బిన్ యాసిర్‌ను. నా వద్దకు రండి! హజ్రత్ ఇబ్నె ఉమర్ ఇట్లనిరి. వారి ఒక చెవి తెగిపోయి యాలాడుచున్నట్లు నేను చూచితిని. అయినను వారు యుద్ధము చేయుచండిరి. తారిఖ్ బిన్ షహాబ్ ఇట్లనిరి. ఒక వ్యక్తి ఒంటి చెవి వాడా అని అవమానించెను. నీవు నా మంచి చెవిని దూషించినావని హజ్రత్ అమ్మార్ అనిరి. హజ్రత్ ఖాలిద్ వలీద్ ఇట్లనిరి. హజ్రత్ అమ్మార్ మరియు నా మధ్య ఒకసారి మాటలు పెరిగి నేను వారిని గట్టిగా మందలించితిని. నా గురించి ఫిర్యాదు చేయుటకు హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొనిరి. ఇంతలోనే నేను కూడ చేరుకుంటిని. అప్పుడు వారు నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు నా గురించి ఫిర్యాదు చేయుచుండిరి. అక్కడ కూడ నేను కఠినముగానే ప్రవర్తించితిని. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మౌనముగా కూర్చొని ఏమి మాట్లాడకుండా వుండిరి. హజ్రత్ అమ్మార్ రోధించడం మొదలు పెట్టిరి. ఓ రసూలుల్లాహ్! మీరు ఖాలిద్ బిన్ వలీద్ పరిస్థితిని చూడడం లేదా? అని అడిగిరి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ తల పైకి లేపి ఇట్లనిరి. అమ్మార్‌తో శత్రుత్వము పెట్టుకొన్న వ్యక్తితో అల్లాహ్ శత్రుత్వము పెట్టుకొనును, అమ్మార్‌తో కోపము పెట్టుకొన్న వ్యక్తితో అల్లాహ్ కోపము పెట్టుకొనును. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ ఇట్లనిరి. ఏదో ఒక విధముగా హజ్రత్ అమ్మార్ నాతో రాజీ పడాలనే కోరిక కంటే ఎక్కువ అప్పుడు నాకేమి కోరిక లేకుండెను. హజ్రత్ ఖాలిద్ ఇంకా ఇట్లనిరి. నేను అమ్మార్‌ను కలిసి వారితో క్షమాపణ కోరగా వారు రాజీ పడిరి. హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. నేను నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద కూర్చొని వుండగా హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ రావడానికి అనుమతి కోరిరి. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతించి, ఇట్లనిరి. పవిత్ర, పవిత్రుడైన వ్యక్తికి స్వాగతం. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఈ విధంగా సత్కరించిరి. హజ్రత్ అమర్ బిన్ షర్‌హబీల్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అమ్మార్ బిన్ యాసిర్ నర నరాలలో విశ్వాసము ప్రవహించుచున్నది. షైతాన్ నుండి అల్లాహ్ తఆలా మోక్షము కల్పించిన వారిలో హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ పరిగణించేబడేవారు.

ఒకసారి కూఫాకు గవర్నరుగా హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్‌ను హజ్రత్ ఉమర్ నియమించిరి. కూఫా ప్రజల పేరున ఇట్లు సందేశము పంపిరి. అమ్మార్ బిన్ యాసిర్‌ను (అమీర్) గవర్నర్, ఇబ్నె మసూద్‌ను(ముఅల్లిమ్) శిక్షకుడు, మంత్రిగా నియమించి పంపుచున్నాను. బైతుల్ మాల్ నిర్వహణ కూడ ఇబ్నె మసూద్‌కే అప్పగించినాను. వీరిద్దరు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హయాంలో గౌరవనీయ అనుచరులలోని వారు. బదర్ యుద్ధములో పాల్గొనిరి. కనుక వీరిద్ద పట్ల విధేయత, వినమ్రత చూపగలరు.

హజ్రత్ ఉస్మాన్ కాలములో కుట్రకు పాల్పడిన దాంబికలు, తిరుగుబాటుదారులు మదీనాలో ఆందోళన సృష్టించినప్పుడు దురదృష్టవశాత్తు తమ అమాయకత్వము వలన హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ కూడ వారి మోసమునకు బలైరి. ఆచరణరూపంలో వారు వారికి ఎలాంటి సహకారము అందివ్వలేదు. కనుక ఆ కుట్రదారుల దుష్కర్యాముల పనుల నుండి వారి పవిత్రముగా వుండిరి.

హజ్రత్ అలీ ఖిలాఫత్ కాలములో హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ హజ్రత్ అలీ వెంట వుండిరి. వారితో కలిసి జమల్ యుద్ధము, సఫ్ఫైన్ యుద్ధములో పాల్గొనిరి. అబూఅబ్దుర్రహ్మాన్ అస్సల్మీ ఇట్లనిరి. సఫ్ఫైన్ యుద్ధములో మేము హజ్రత్ అలీ వెంట వుంటిమి. నేను హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్‌ను చూడగా వారు ఎటు వైపు వెళ్లినా, ఎటు ముఖము త్రిప్పినా నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు వారిని అనుసరించుచున్నట్లు తెలిసినది. వారు వారి కొరకు ఒక పతాకము వలె వుండిరి. అబుల్ బఖ్తరి ఇట్లనిరి. సఫ్ఫైన్ యుద్ధము సమయమున హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ ఇట్లనిరి. నేను త్రాగుటకు పాలు తీసుకొని రండి. ఎందుకనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాతో ఇట్లనిరి. నీవు ప్రపంచములో చివరిగా పాలు త్రాగెదవు. హజ్రత్ అమ్మార్ పాలు త్రాగి ముందుకు వెళ్లి యుద్ధము చేయుచు అమరులైరి. హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ సఫ్ఫైన్ యుద్ధము సమయమున ఇట్లనిరి. స్వర్గము ఖడ్గముల మెరుపులో గలదు. దాహము గల వ్యక్తి చెలిమ వద్దకు చేరుకొనును. నేడు నేను నా ప్రియులతో కలుస్తాను. నేడు నేను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి సమాజముతో కలుస్తాను. హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్‌ను అబూవాదియ మజ్నీ హతమార్చెను. అతడు వారిపై ఒక బర్ఛీతో దాడి చేయగా వారు పడిపోయిరి. మరో వ్యక్తి హజ్రత్ అమ్మార్‌పై దాడి చేసి వారి తల నరికి వేసెను. అనంతరం వీరిద్దరు జగడమాడుచు ముఆవియా వద్దకు వచ్చిరి. నేను హతమార్చితినని ఇద్దరు వాదించుచుండిరి. హజ్రత్ అమర్ బిన్ ఆస్ కొన్ని అపోహల వలన ముఆవియ వైపుండిరి. కాని వారిలో సత్కార్యముండెనని ఈ మాటలతో తెలియును. అల్లాహ్ ప్రమాణముగా ఇద్దరు కేవలం నరకము గురించి వాదించుకుంటున్నారని హజ్రత్ అమర్ బిన్ ఆస్ అనిరి. ఆ ఇద్దరు వ్యక్తులు వెళ్లిపోయిన తరువాత హజ్రత్ అమర్ బిన్ ఆస్‌తో ముఆవియ ఇట్లనిరి. ప్రజలు మన కొరకు తమ ప్రాణాలు సమర్పించినారు. అయినను మీరిద్దరు నరకము గురించి వాదించుకుంటున్నారని వారిద్దరితో నీవీధముగా మాట్లాడుచున్నావా! హజ్రత్ అమర్ ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణము. నేన్నదే వాస్తవము. అల్లాహ్ ప్రమాణము నీకు కూడ ఈ విషయము తెలుసు. నేటికి 20 సం॥ల క్రితమే నేను చనిపోయినచో బాగుండును. కనీసం ఈ విధముగా యుద్ధము చేసే పరిస్థితి ఎదురుకాకుండేది. హజ్రత్ అలీ ఖిలాఫత్ కాలములో అనగా సఫ్ఫైన్ యుద్ధములో సిఫర్ 37 హిజ్రిలో హజ్రత్ అమ్మార్ 94 సం॥ల వయసులో మృతి చెందిరి. యహ్యా బిన్ ఆబిస్ ఇట్లనిరి. హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ అమరులైనప్పుడు వారు నాతో ఇట్లనిరి. నన్ను నా దుస్తులలోనే సమాధి చేయగలరు. తద్వారా నేను ప్రశంసలందుకొందును. హజ్రత్ అలీ ఇట్లనిరి. హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్, హాషిమ్ బిన్ అత్బ గార్ల అంతక్రియ ప్రార్థన హజ్రత్ అలీ చదివించిరి. హజ్రత్ అమ్మార్‌ను వారు తనకు సమీపములో వుంచుకొనిరి. హాషిమ్ వారి తరువాత పెట్టబడిరి. ఇద్దరికి ఒకే సారి ఐదు లేదా 6,7 తక్బీర్లు పలికిరి. సత్యము కొరకు యుద్ధము చేసి, సత్యము కొరకు ప్రాణాలర్పించిన అనుచరులు వీరు. అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్థులను పెంచుగాక!

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

......................................................................

......................................................................

......................................................................